# వినియోగదారుడు మేల్కోవాలి




■తన హక్కులను వినియోగించుకోవాలి

■పిడిఎస్ బియ్యం తూకంలో మోసం చేస్తే సహించేది లేదు

■పెట్రోల్ బంకులలో సదుపాయాలు ఏర్పాటు చేయాలి

■సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమిద్

**సిద్దిపేట, మార్చి 15 సిరి న్యూస్**

సిద్దిపేట కలెక్టర్ మినీ కార్యాలయంలో శనివారం నాడు మార్చి 15 ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమీదు జిల్లా సివిల్ సప్లై అధి కారి, తనుషా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. తూకంలో మోసం చేస్తే సహించేది లేదని వారు అన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమాలకు పాల్పడితే చట్టం తన పని తను చేసుకుంటూ పోతదని అన్నారు. పెట్రోల్ బంకులలో అన్ని సదుపాయాలు బంకు యజమానులు సమకూర్చాలని వారు అన్నారు లేని ఎడల శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిలో అధిక ధరలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ట్రక్స్ హోటళ్లలో కల్తీ ఆహారం విషయంలో ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. న్యాయమైన డిజిటల్ ఫైనాన్స్ (ఫేర్ టెల్ డిజిటల్ ఫైనాన్స్) , వినియోగ దారులకు సురక్షితమైన డిజిటల్ పేమెంట్ వ్యవస్థను అందిచడం ప్రభుత్వ ఆయా వ్యాపార సంస్థల బాధ్యత, ఇందు కోసం వినియోగ దారుల స్వచ్ఛంద సంస్థలు, మీడియా మరింత బాధ్యతా యుతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నేటి ఆధునిక కాలంలో ఆన్లైన్ లావాదేవీలు సులభతరం కానీ సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ బ్యాంకింగ్ సురక్షిత లావాదేవీల కోసం కచ్చితంగా మొబైల్ అలర్ట్స్ వచ్చే ఏర్పాటు చేసుకోవాలన్నారు. పీసీ లేదా ల్యాప్ ట్యాప్ ల్లో క్యాచ్ (క్యాచ్ అండ్ కుకీ ) కుకీలను క్లియర్ చేస్తుండాలన్నారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ హిస్టరీని ఎప్పటికప్పుడు సరి చేయడం మంచిదన్నారు. పాస్ వర్డ్ లను తరచుగా మారుస్తూ ఉండాలన్నారు. తప్పుడు కాల్స్ లేదా సందేశాలు మీ ఫోనుకు వచ్చినపుడు ఏ మాత్రం ఆలస్యం చేయకుండారేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గురాల శ్రీనివాస్ మాట్లాడుతూ, జాతీయ వినియోగబదుల హక్కుల దినోత్సవము. 2019 చట్టం ప్రజలందరికీ అందరికీ అవగాహన అవగాహన కల్పించాలన్నారువినియోగ దారుల సంఘాలు వినియోగదారులందరికి మరింత అవగాహనా కల్పించాలి అని కోరారు. వస్తువు లేదా సేవ విలువ రూపాయలు 1 కోటి లోపు ఉన్నవాటికి సంబంధించిన పిర్యాదులు జిల్లా ఫోరంనందు 50 లక్షలు రాష్ట్ర ఫోరం కోటి నుండి జాతీయ ఫోరం 10 కోట్ల విలువ ఉన్న పిర్యాదులు రాష్ట్ర ఫోరమ్ నందు 10 కోట్ల ఎక్కవ ఉన్న పిర్యాదులను జాతీయ ఫోరమ్ ను సంప్రదించాలి అని తెలిపారు. ప్రతీ పెట్రోల్ బంకు లో వాహన టైర్ లో ఉచితంగా గాలి నింపే సదుపాయం కలిపించాలన్నారు. వినియోగదారులకు స్వచమైన తాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర శాఖల అధికారులు రాజిరెడ్డి ,శ్రీలత, ఎల్పిజి గ్యాస్ డీలర్లు సతీష్, సోమయ్య, పెట్రోల్ బంక్ డీలర్ అసోసియేషన్ బండ నరసింహులు, వినియోగదారుల ఫోరం సభ్యులు బండమీది మల్లయ్య, ఆశ పెద్ద ముత్యం, దుబ్బాక పరశురాములు, బోట్ల మల్లయ్య, మల్లేశం, గడ్డం పరుశరాములు, శ్రీనివాస్, నరసవ్వ, మామిళ్ళ రాణి, చంద్రకళ, వెంకట్ లక్ష్మి, అర్చన రెడ్డి, శంకరవ్వ పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య తీర్చాలని ఖాళీ బిందెలతో నిరసన

**శివంపేట్, మార్చి 15 (సిరి న్యూస్ )**

శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీరు రాక కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఉదయం కాలనీ ప్రజలు, మహిళలు గ్రామంలో ఖాళీ బిందెలు, డ్రమ్ములు పెట్టి ప్రభుత్వానికి, అధికారుల తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ.. తమ కాలనీకి వచ్చే మిషన్ భగీరథ పైపులైన్ చెడిపోయి నీళ్లు రాక రెండేళ్లు అవుతుందన్నారు. సంవత్సరాలుగా తమకు నల్లాల నీళ్లు రాక పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఎస్సీ వాడపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. తమ సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టు తిరిగి తమ చెప్పులు అరిగిపోయాయని, సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి మూడు రోజులకోసారి ట్యాంకర్ ద్వారా నీళ్లు పంపుతున్నారని, కేవలం ఒక ఇంటికి రెండు డ్రమ్ములు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. రెండు డ్రమ్ములతో మూడు రోజులు ఎలా గడపాలని ప్రశ్నిస్తున్నారు. నీరు



సరిపోక పంటపొలాల వద్ద బోర్ల నుంచి తెచ్చుకుందామంటే తమ పంటలకే నీరు సరిపోవడం లేదంటూ రైతులు నీళ్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయానికి ఖాళీ బిందెలతో వెళ్లి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## - సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ

**ఝరాసంగం మార్చి15 సిరి న్యూస్:**




విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మండల్లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ కోరారు, ఝరాసంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కస్తూర్బా గాంధీ పాఠశాలలో శనివారం లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగ పరమైన అన్ని రకాల చట్టలపై అవగాహన కలిగి ఉండాలని, పలు అంశాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. విద్యార్థులు ఇష్టంగా కష్టపడుతూ చదివితే ఎంతటి కష్టాన్ని అయినా విజయం వైపు నడిపించొచ్చు ఉన్నత లక్ష్యలను సాదించాలి అంటే ఎంతో కృషి పట్టుదల ఉంటేనే అది సాధ్యం అవుతుందన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలు వస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. విద్యార్థులు,వారికి ఉన్న హక్కు చట్టాలతో పాటు మహిళల కోసం ప్రత్యేకం ఏర్పాటు చేసిన చట్టాలను తెలుసుకోవాలని కోరారు. నిజజీవితంలో చట్టాలఉపయోగం, సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన,బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై పలు చట్టలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్నా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం ఇన్చార్జ్ ఎస్.ఐ కే.సంగమేశ్వర్,బార్ ప్రెసిడెంట్ గోపాల్,వైస్ ప్రెసిడెంట్ పి.మానెన్న ,సీనియర్ న్యాయవాది పాండురంగా రెడ్డి,న్యాయ వాదులు రుద్రయ్య స్వామి, సయ్యద్ షకీల్ , లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ల

# నీరుడి బిక్షపతి కుటుంబానికి ఆర్థిక సాయం

**శివంపేట్ మార్చి 15 (సిరి న్యూస్ )**



శివంపేట మండల కేంద్రంలోని పోతుల బొగుడ గ్రామానికి చెందిన నిరుడి బిక్షపతి శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి 5,000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం పంపించారు. ఈ కార్యక్రమంలో షేర్వయ విశ్వనాథం గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ బిక్షపతి, డప్పు నర్సింలు ,బాలరాజు ,ఆగమయ్య, చాపల దుర్గయ్య ,మంద దశరథ, మంద నర్సింలు, కుష%శీ% ,నిరుడి కిష్టయ్య ,పందుల వెంకటేశం ,బాల నరసింహులు ,కుమ్మరి నర్సింలు, పాల్గొన్నారు.